సంపూర్ణత సంవత్సరము 08.09.2014

## సంపూర్ణ పవిత్రత - 2

**1. స్వమానము** – నేను శివ శక్తిని... శివుని ప్రేయసిని... సదా సౌభాగ్యవతిని...

– (మీరు స్వయానికి ఈ విధంగా కామెంట్రీ ఇచ్చుకోండి) – ధన్యవాదాలు నా పరమ ప్రియతముడా! మీరు నన్ను మీవారిగా చేసుకున్నారు, నన్ను స్వీకరించారు... ఇక నాదంటూ ఏమీ లేదు, నా తనువు–మనసు–ధనము అన్నీ మీవే... అతీతంగా ఉండే ప్రేయసి అంటేనే మీకిష్టమని నాకు తెలుసు... ఇక నేను దేహ సహితంగా దైహిక సర్వ సంబంధాలనుండి (బంధనాలనుండి) ముక్తి అయ్యి మీకు నమ్మకంగా ఉంటాను... ప్రియతమా! నేను మీ అర్ధాంగిని... మీ కార్యాలే నా కార్యాలు... మీరు చేసే విశ్వ పరివర్తనా కార్యానికి నేను మనస్ఫూర్తిగా సహాయం చేస్తాను...

**2. యోగాభ్యాసం** –

1. నేను పార్వతిని... అమరనాథుని సమ్ముఖంలో కూర్చుని ఉన్నాను... వారే స్వయంగా నాకు అమరకథను వినిపిస్తున్నారు... ఈ నషాలో కూర్చుని మురళి వినండి...
2. అమృతవేళ ప్రియుడైన శివునితో ఆత్మ స్మృతి తిలకాన్ని తీసుకుని పవిత్రత, గుణాలు మరియు శక్తుల కిరీటాన్ని ధరించండి. రోజంతా తిలకము మరియు కిరీటముతో కూడిన అలంకారమును అనుభవం చెయ్యండి...
3. నేను శివ శక్తిని... ప్రియుడైన శివుడు లేనిదే నేను అసంపూర్ణము. నేను సదా వారితో కంబైన్డుగా ఉన్నాను... వారు తమ శక్తులతో నన్ను నింపుతున్నారు...

**3. ధారణ - ఏకవ్రత**

– సదా సౌభాగ్యవతి అంటే ఒక్క ప్రియుడైన శివుడు, మరెవ్వరూ లేరు.

– సదా సౌభాగ్యవతి నయనాలలో, ముఖములో ప్రియుడి ముఖము, గుణాలు ఇమిడి ఉంటాయి.

– ఏకవ్రత ఆత్మలే ప్రియుడైన శివునికి ప్రియము.

**4. చింతన -**

– ఏకవ్రత అయిన ప్రియురాలి విశేషతలు వ్రాయండి.

– ప్రియుడైన శివుని వలన కలిగే ప్రాప్తులు ఏమిటి?

– ప్రియుడైన శివుడికి ప్రియంగా ఎలా కావాలి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! ఈ సంగమయుగంలో ఆత్మ రూపీ ప్రేయసులమైన మనందరికీ సదా అవినాశిగా ఉండే ప్రియుడు లభించాడు. అవనాశి ప్రియుడికి ప్రేయసులమైన మనము సదా సౌభాగ్యవతులము. సదా సౌభాగ్యవతి అంటే సంపూర్ణ పవిత్రత, మనసులో కూడా వికారపు అంశము లేకుండా ఉండటము. సంకల్పంలోనైనా, స్వప్నంలోనైనా ఏ దేహధారి పైనైనా ఆకర్షణ కలిగితే సదా సౌభాగ్యవతికి అది మహా పాపముతో సమానము. సదా నీతోటే తింటాను, నీనుండే వింటాను, నీతోటే మాట్లాడుతాను అనే స్థితిలో సదా సౌభాగ్యవతి ఉంటుంది.